ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీశాఖ

ఆర్.సి.నెం.3389/2018/యస్4

తేది: 06-12-2018

డివిజనల్ అటవీ అధికారి వారి కార్యాలయము

గిద్దలూరు డివిజన్, గిద్దలూరు

## <u>వేలము ప్రకటన</u>

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ కార్యాలయపు జనరల్ సేల్ నోటీసు నెంబరు 3832/2000/యస్4, తేది 11/11/2000 లోని నిబంధనలను అనుసరించి కనిగిరి రేంజ్ లోని జీడిమామిడి తోటలోని జీడిమామిడి కాయలను విత్తనములను సేకరించు కొనుటకు గిద్దలూరు డివిజనల్ అటవీశాఖాదికారిచే గాని వారి అనుమతి పొందిన ప్రతినిధిచే గాని తేది.14-12-2018 తేదిన ఉదయం 11-00 గంటలకు కనిగిరి అటవీక్షేత్రాధికారి వారి కార్యాలయము నందు బహిరంగముగా వేలము వేయబడును మరియు ఒంగోలు రేంజ్ లోని జీడిమామిడి కాయలను విత్తనములను సేకరించు కొనుటకు 15-12-2018 ఉదయం 11-00 గంటలకు ఒంగోలు అటవీక్షేత్రాధికారి వారి కార్యాలయము నందు డివిజనల్ అటవీశాఖాదికారిచే గాని వారి అనుమతి పొందిన ప్రతినిధిచే గాని బహిరంగముగా వేలము వేయబడును. పై తేదిన అమ్ముడు కానిచో, ఈ దిగువ చూపిన తేదిలలో వేలము వేయబడును.

| క్రమ సంఖ్య | అటవీక్షేత్రము పేరు మరియు ప్లాంటేషన్ పేరు | ప్లాంటేషన్ సంవత్సరము | విస్తీర్ణము హెక్టార్లలో | వేలము జరుగు తేది. |
|---|---|---|---|---|
| **<u>కనిగిరి అటవీక్షేత్రము</u>** | | | | |
| 1 | హజీపురం | 1975-76 | 12.5 | 31-12-2018 |
| | | 1976-77 | 28.0 | 11-01-2019 |
| | | 1977-78 | 15.0 | 28-01-2019 |
| 2 | యర్రగొండ | 1975-76 | 9.5 | 13-02-2019 |
| | | 1976-77 | 30.0 | 27-02-2019 |
| | | 1977-78 | 5.0 | 15.03.2019 |
| 3 | దాసరిపల్లి | 1980-81 | 20.0 | 30.03.2019 |

| | | | | |
|---|---|---|---|---|
| <u>ఒంగోలు అటవీక్షేత్రము</u> | | | | |
| 1 | పుల్లరిపాలెం | 1970-71 మరియు 1972-73 | 183 | 31-12-2018<br>11-01-2019<br>29-01-2019<br>15-02-2019<br>28.0 2.2019<br>15.03.2019<br>30.03.2019 |
| 2 | కరేడు | 1973 | 110 | |

1. వేలములో పాల్గొనువారు రు.10000/- అక్షరముల పదివేల రూపాయలు ఇ.యం.డి. చెల్లించి పాటపాడుకొనవలయును.
2. వేలములో పాల్గొనువారు బ్యాంకు గ్యారంటీ గాని నగదు గాని ఇచ్చి సదరు పైకమునకు 3 రెట్లు పాటపాడు కొనవలయును.
3. హెచ్చుపాటదారుడు పాటపాడిన పైకమును ¼ వంతు వేలము రోజున చెల్లించవలయును. మిగిలిన ¾ వంతు పైకము, జి.యస్.టి. మరియు ఇన్ కం టాక్స్ స్థిరీకరణ ఉత్తర్వుల అందిన తేది నుండి 10 రోజులలోపల చెల్లించవలయును. అట్లు చెల్లించని ఎడల హెచ్చుపాటదారుడు కట్టిన సొమ్మును ప్రభుత్వపరము చేయబడును తిరిగి అతని సొంత బాధ్యత మీద వేలము జరుపబడును.
4. హెచ్చుపాటదారుని బకాయిలు మొత్తము జమ చేయబడిన తరువాతనే రెండవ హెచ్చుపాట దారుని ఇ.యం.డి విడుదల చేయబడును.
5. జీడిమామిడి తోటలను మరియు వేలం షరతులను తెలుసుకొనువారు డివిజనల్ అటవీ అధికారి వారి కార్యాలయము నుండి గాని, కనిగిరి మరియు ఒంగోలు అటవీక్షేత్రధికారి వారి కార్యాలయము నుండి గాని కార్యాలయపు పనివేళలలో స్వయముగా గాని లేదా పోస్టుల ద్వారాగాని తెలుసుకొనవచ్చును.

డివిజనల్ అటవీ అధికారి
గిద్దలూరు

1.లిస్టు ప్రకారము యావన్మంది పాటదారులకు పంపడమైనది.

2. [illegible]